## ఆదరణ

**మూల వాక్యము:- యెష 66:13** ఒకని తల్లి వానిని ఆదరించనట్లు నేను మిమ్మును ఆదరించెదను. యెరూషలేములోనే మీరు ఆదరింపబడెదరు.

శ్రమ, దుఃఖం, అవమానం, నింద, అంగలార్పును తీసివేయగలిగిన ప్రక్రియే ఆదరణ. అది దేవుని మాట వలన కలుగవచ్చు లేదా దేవుని పాట వలన కలుగవచ్చు.

**దేవుడు ఎలా ఆదరిస్తాడు:-**

**1. సమస్త ఆదరణ చేత ఆదరిస్తారు: 2కొరింథీ 1:3:-**

కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక.

**2. లేఖనముల వలన ఆదరిస్తారు: రోమా 15:4:-**

ఏలయనగా ఓర్పు వలనను, లేఖనముల వలని ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియుమనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి.

**3. ఆయన గొప్ప ఆదరణ చేత ఆదరిస్తారు: కీర్తన 94:19:-**

నా అంతరంగమందు విచారములు హెచ్చుగా నీ గొప్ప ఆదరణ నా ప్రాణమునకు నెమ్మది కలుగజేయుచున్నది.

**4. దుడ్డుకర్ర, దండము చేత ఆదరిస్తారు: కీర్తన 23:4:-**

గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడైయుందువు. నీ దుడ్డుకఱ్ఱ యు నీ దండమును నన్ను ఆదరించును.

**5. సేవకులకు ఆయన ఇచ్చిన మాట చొప్పున ఆదరిస్తారు: కీర్తన 119:76:-**

నీ సేవకునికి నీవిచ్చిన మాట చొప్పున నీ కృప నన్ను ఆదరించును గాక.

**6. మన విశ్వాసము ఎదుటి వారికి కనుపరుచుట ద్వారా ఆదరిస్తారు: రోమా 1:11,12:-**

మీరు స్థిరపడవలెనని, అనగా మీకును నాకును కలిగియున్న విశ్వాసము చేత, అనగా మనము ఒకరి విశ్వాసము చేత ఒకరము ఆదరణ పొందవలెనని ఆత్మ సంబంధమైన కృపావరమేదైనను మీకిచ్చుటకు మిమ్మును చూడవలెనని మిగుల అపేక్షించుచున్నాను.

**1థెస్స 3:7 :-** అందుచేత సహోదరులారా, మా యిబ్బంది అంతటిలోను శ్రమ అంతటిలోను మీ విశ్వాసమును చూచి మీ విషయములో ఆదరణ పొందితిమి.

**7. దేవుడు మన నోటిలో ఉంచిన మాటల చేత ఇతరులను ఆదరిస్తారు: యోబు 16:5:-**

అయినను నేను నానోటి మాటలతో మిమ్మును బలపరుచుదును. నాపెదవుల మాటలు మిమ్మును ఓదార్చి ఆదరించును.

**ఎవరిని / ఎప్పుడు ఆదరిస్తారు:-**

**1. రోగిగా ఉన్నప్పుడు: కీర్తన 41:3:-**

రోగశయ్య మీద యెహోవా వానిని ఆదరించును. రోగము కలుగగా నీవే వానిని స్వస్థపరచుదువు.

ఉదా: హిజ్కియా-

2వ రాజులు 20:5,6

నీవు తిరిగి నా ప్రజలకు అధిపతియైన హిజ్కియా యొద్దకు పోయి అతనితో ఇట్లనుము- నీ పితరుడైన దావీదునకు దేవుడగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా- నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని: నీ ప్రార్థన నేనంగీకరించి యున్నాను: నేను నిన్ను బాగుచేసెదను: మూడవ దినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు. ఇంకా పదునయిదు సంవత్సరముల ఆయుష్యము నీకిచ్చెదను:

2. పాడైన స్థలములను (పాడైపోయిన జీవితాలను) ఆదరిస్తారు:- యెష 51:3:-

యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి దాని అరణ్య స్థలములను ఏదెను వలె చేయుచున్నాడు. దాని యెడారి భూములు యెహోవా తోట వలె నగునట్లు చేయుచున్నాడు. ఆనంద సంతోషములును కృతజ్ఞతాస్తుతియు సంగీత గానమును దానిలో వినబడును.

3. శ్రమలో ఉన్న వారిని ఆదరిస్తారు:- 2కొరింథీ 1:4:-

దేవుడు మిమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు శక్తి గలవారమగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు.

4. దీనులను ఆదరిస్తారు: 2కొరింథీ 7:6:-

అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాక వలన మమ్మును ఆదరించెను.

5. ప్రాణమునకు అవసరమైనప్పుడు ఆదరిస్తారు: కీర్తన 54:4:-

ఇదిగో దేవుడే నాకు సహాయకుడు ప్రభువే నా ప్రాణమును ఆదరించువాడు.

## ఎందుకు ఆదరిస్తారు:-

1. ఒకనితో ఒకడు మనస్సు కలిసిన వారై యుండుటకై ఆదరిస్తారు: రోమా 15:6:-

క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకనితోనొకడు మనస్సు కలిసిన వారై యుండునట్లు ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక.

## వేరొక ఆదరణ కర్త ఏం ఇస్తారు:-

1. ఎల్లప్పుడు మనతో ఉంటారు: యోహా 14:16:-

నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను అనగా సత్య స్వరూపి యగు ఆత్మను మీకనుగ్రహించును.

2. మనకు ప్రయోజనకరముగా ఉంటారు: యోహా 16:7:-

అయితే నేను మీతో సత్యమును చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లని యెడల ఆదరణ కర్త మీ యొద్దకు రాడు; నేను వెళ్లిన యెడల ఆయన మీ యొద్దకు....

3. సంఘమునకు క్షేమాభివృద్ధి, సమాధానము, ప్రభువునందు భయము కలిగిస్తారు: అ.కా 9:31:-

కావున యూదయ గలిల సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధి నొందుచు సమాధానముకలిగి ఉండెను; మరియు ప్రభువు నందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను.

4. బలహీనులైన మనకు సహాయము, ప్రార్థన చేయలేని మన పక్షాన ఆయన ప్రార్థన చేస్తారు: రోమా 8:26:-

అటు వలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు

ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింపశక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. ఉదా:- హన్నా ప్రార్థన.

**5.మనము సాక్షులుగా ఉండుటకు శక్తి అనుగ్రహిస్తారు: అ.కా 1:8:-**

అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

**6. సంఘమును కాయుటకు మనలను సంఘ అధ్యక్షులుగా చేస్తారు. (అనగా ప్రధాన పాపులను ప్రధాన సేవకులుగా మారుస్తారు.) అ.కా 20:28:-**

దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేని యందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

**7. సమస్త ఆనందము, సమాధానము విస్తారమైన నిరీక్షణ కలుగజేస్తారు: రోమా 15:13:-**

కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గల వారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానము తోను మిమ్మును నింపును గాక.

**దేవుని రాజ్యము అనగా పరిశుద్ధాత్మయందు ఆనందించడం: రోమా 14:17:-**

దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై ఉన్నది.

**8. మన దేహము పరిశుద్ధాత్మకు ఆలయంగా మారుస్తారు: 1కొరింథీ 6:19:-**

మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగురా? మీరు మీ సొత్తు కారు.

**9. యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకొని, ప్రకటించునట్లు చేస్తారు:1కొరింథీ 12:3:-**

ఇందుచేత దేవుని ఆత్మ వలన మాటలాడువాడెవడను యేసు శాపగ్రస్తుగని చెప్పడనియు, పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడు ను యేసు ప్రభువని చెప్పలేడనియు నేను మీకు తెలియజేయుచున్నాను.

**10. నూతన స్వభావము కలుగజేస్తారు: తీతు 3:5:-**

మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

**11. పరిశుద్ధాత్మ వరములు అనుగ్రహిస్తారు: హెబ్రీ 2:4:-**

దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలచేతను, మహత్కార్యముల చేతను, నానావిధములైన అద్భుతముల చేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను, వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినిన వారి చేత మనకు దృఢ పరచబడెను.

**12. సువార్త ప్రకటింప చేస్తారు: 1పేతు 1:12:-**

పరలోకము నుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీకిప్పుడు తెలుపబడిన ఈ సంగతుల విషయమై, తమ కొరకు కాదుగాని మీ కొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలు పరచబడెను;దేవదూతలు ఈ కార్యములను తొంగిచూడగోరుచున్నారు.

**13. ప్రవచింప చేస్తారు: 2పేతు 1:21:-**

ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడిన వారై దేవుని మూలముగా పలికిరి.

**14. ప్రభువును పోలి నడుచుకొను వారిగా మారుస్తారు: 1థెస్స 1:6:-**

పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి.

**మన బాధ్యత:-**

**ఒకరినొకరు ఆదరించుకోవాలి: 1థెస్స 4:18 :-**

కాబట్టి మీరు ఈ మాటల చేత ఒకనినొకడు ఆదరించుకొనుడి.

హెచ్చరిక:-

**మార్కు 3:29:-** పరిశుద్ధాత్మ విషయము దూషణ చేయువాడెప్పుడును క్షమాపణ పొందక నిత్య పాపము చేసిన వాడై యుండునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

ప్రతి పాపమునకు క్షమాపణ ఉంది. కాని క్షమాపణ లేని పాపము ఏంటంటే పరిశుద్ధాత్మ దేవుని గురించి బాగుగా తెలిసి కూడా దూషించటం. పరిశుద్ధాత్మ పొందిన వారి గురించి దూషించటం. ఎందుకంటే మీరు దూషించునప్పుడువారిని మాత్రమే కాదు గాని వారిలోని పరిశుద్ధాత్మ దేవున్ని కూడా దూషిస్తున్నారు. కనుక ఈ యుగమందైనను, రాబోవుయుగమందైనను వారికి క్షమాపణ లేక నిత్య పాపిగా, నిత్య నరకాన్ని అనుభవిస్తారు.